క్లుప్తంగా

10న చేపల పెంపకానికి వేలం

కోసిగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఈనెల 10వ తేదీన పులికనుమ రిజర్వాయ ర్‌లో చేపలను పెంచుకునేందుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తామని ఆదోని మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకులు డి.నాగరాజు తెలి పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ ఆఖరి వరకు రిజర్వాయర్‌లో చేప లను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పారు. వేలంలో పాల్గొనే వారు రూ.10వేలు డిపాజిట్ చేయాలని, అధిక ధరకు దక్కించుకున్న వారికే చేపల పెంపకానికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పాటలో పాల్గొనే వారు ఈనెల 10వ తేదీన 11గంటలకు కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సేవాసంఘం సభ్యులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం నాయకులు ఆదివారం మార్కండేయ స్వామి ఆలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మన్న, హంపయ్య మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరగబోయే జయం తి ఉత్సవ కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొం దుపరిచామని చెప్పారు. జయంతి ఉత్స వాలను కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. సభ్యులు నారాయణస్వామి, నాగరా జు, శేఖర్, రామాంజనేయులు, గోవిందరా జులు పాల్గొన్నారు.

ఏఐఎంఐఎం అధినేతను కలిసిన ఆదోని నాయకులు


అసదుద్దీన్ ఓవైసీతో ఆదోని నాయకులు

ఆదోనిరూరల్: ఏఐఎంఐఎం అధినేత అసదు ద్దీన్ ఓవైసీని ఆదివారం హైదరాబాద్‌లో పార్టీ ఆదోని అధ్యక్షుడు ఉమ్మి యూసుఫ్, సెక్రటరీ నూర్, ఫ్లోర్ లీడర్ దిలవర్ హుసేన్, హనీఫ్ కలిశారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. స్థానిక పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని ఒవైసీ తెలిపారని చెప్పారు.

ఇరుముడితో శబరిమలకు


ఇరుముడితో బయలుదేరిన అయ్యప్ప మాలధారులు

కోసిగి: స్థానిక శ్రీరామాలయంలో అయ్యప్ప మాలధారులు ఇరుముడితో శబరిమలకు అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలు దేరారు. ఆదివారం రామాలయంలో గురుస్వామి మూర్తి స్వామి ఆధ్వర్యంలో మాలధారులకు ఇరుముడి కట్టించి సాగనంపారు. ముందుగా ఆలయంలో అయ్యప్ప స్వామికి పడి పూజ, అభిషేకాలు గావించి మహా మంగళ హార తులు ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించండి

ఆదోనిరూరల్: మున్సిపల్ ఇంజినీరింగ్ కాం ట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్‌లను పర్మి నెంట్ చేయాలని, వారి సమస్యలను పరిష్క రించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఈరన్న, పట్టణాధ్యక్షులు తిప్పన్న, గోపాల్ కోరారు. స్థానిక పంప్‌హౌస్ వద్ద చేపట్టిన సమ్మె ఆదివారానికి 12వ రోజుకు చేరుకుంది. వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లా యీస్ ఫెడరేషన్, సీఐటీయూ నాయకులు కర్రెప్ప, సోమన్న, అహ్మద్, మూర్తి, ఈరన్న పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


ఆదోని-ఎమ్మిగనూరు రహదారిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

ఆదోనిరూరల్: ఆదోని-ఎమ్మిగనూరు రహదా రిలోని నెట్టేకల్ క్రాస్ రోడ్డు వద్ద తాలూకా ఎస్ఐ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బం ది ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు , ద్విచక్ర వాహ నదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాల న్నారు. అక్రమంగా కర్ణాటక మద్యం, డబ్బు తరలివెళ్లకుండా నిఘా వేసినట్లు చెప్పారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది ఉన్నారు.

ముంగిటకే పశువైద్యం

- డివిజన్‌లో 7 ప్రాంతీయ వైద్యశాలలు, 37 పశువైద్య కేంద్రాలు,42 గ్రామీణ ఆసుపత్రులు
- 30 స్పెషలిస్టు వైద్యులతో పాటు 40 మంది వైద్య సహాయకుల నియామకం
- ప్రతి నియోజకవర్గంలో పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు
- పశువైద్య సంచార వాహనాల ఏర్పాటు
- వాటిలో 81 మందులు, రక్తపరీక్షలకు ల్యాబొరేటరీ
- 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే పశువు చెంతకు వైద్యసేవలు

అత్యవసర సమయంలో వైద్యం అందక ఒక్క మూగజీవి కూడా మృతి చెందరాదని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించింది. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనట్లుగా పశువైద్య సేవల్లో సమూల మార్పులు చేపట్టింది. గతంలో చిన్న జబ్బు చేసినా పశువైద్యులు లేక, జీవాలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లలేక పశుపోషకులు పడిన అవస్థలు వర్ణనాతీతం. చివరకు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి చికిత్స చేయించేవారు. కొన్నిసార్లు ఆ వైద్యుడు వచ్చే లోపు జీవి మృతి చెందేది. ప్రస్తుతం ఒక్క ఫోన్‌కాల్‌తో పశువు ఉండే చోటుకే నిపుణులైన వైద్యులు వచ్చి వైద్యం అందిస్తున్నారు. గ్రామ గ్రామాన వైద్యసహాయకులను నియమించి సేవలను అందుబాటులో ఉంచింది.


పశు వైద్యం చేస్తున్న వెటర్నరీ సహాయకురాలు (ఫైల్)

ఆదోని సెంట్రల్: మూగజీవాల ఆరోగ్య పరిరక్ష ణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పశువైద్యంలో నాలుగున్నరేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది. పశువైద్యం కోసం పాడి రైతులు, జీవాల పెంపకందారులు ఇబ్బంది పడకూడదని ముంగిటకే పశు వైద్యసేవలను అం దించడానికి వెటర్నరీ సహాయకులను నియమిం చింది. పశువైద్య సంచార వాహనాలను ఏర్పాటు చేసి 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే చెంతకే వచ్చి వైద్య సేవలను అందిస్తున్నారు.

మార్పులు ఇలా..

- ఆదోని డివిజన్‌లో 7 ప్రాంతీయ పశువైద్య శాలలు, 37 పశు వైద్య కేంద్రాలు, 42 గ్రామీణ పశువైద్య ఆసుపత్రులు ఉన్నాయి.
- గ్రామానికి ఒక ఆర్బీకేతో పాటు గోపాల మిత్ర వంటి వారితో పశువైద్య సేవలను అందిస్తున్నారు.
- గ్రామస్థాయిలో ఆర్బీకేల ద్వారా పశుగ్రాసం సబ్సిడీపై చేసిన నాణ్యమైన సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీని పాడి రైతు ముంగిటకే అందిస్తున్నారు.
- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు.
- అత్యవసర వైద్య సేవలను అందించడానికి నియోజకవర్గాని రెండు డాక్టర్ వైఎస్సార్ పశువైద్య సంచార వాహనాలను (అంబులెన్స్)లను ఏర్పాటు చేశారు.
- ప్రతి అంబులెన్స్‌లో వెటర్నరీ సహాయకులు, డ్రైవర్ కం అటెండర్‌లను నియమించింది.
- ప్రాంతీయ పశువైద్య కేంద్రాల నుంచి గ్రామీణ పశువైద్య కేంద్రాల వరకు డివిజన్‌లో 30 మంది స్పెషలిస్ట్ వైద్యులతో పాటు 40 పశు వైద్య సహా యకులను నియమించింది.
- ప్రతి వాహనంలో వైద్య పరికరాలతో పాటు పేడ సంబంధిత, రక్త పరీక్షలను చేసేలా చిన్న పాటి లేబొరేటరీని సమకూర్చారు.
- ప్రతి అంబులెన్స్‌లో 81 రకాల మందులను అందుబాటులో ఉంచారు.
- ఈ వైద్య సేవలను అందుకోవడానికి 1962 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారు. దీంతో ఆ నం బర్‌కు కాల్ చేస్తే పశువు ఉండే చోటుకు వచ్చి వైద్య సేవలను అందిస్తారు.
- అత్యవసర పరిస్థితి ఎదురైతే పశువును అదే వాహనంలో పశువైద్య కేంద్రానికి తరలించి చికిత్స అందించి, నయమైన తరువాత ఇంటికి వచ్చి వది లేస్తారు.
- నాణ్యమైన పాల ఉత్పత్తుల లక్ష్యంగా రైతులకు విజ్ఞాన బడుల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.
- పశువులకు బీమా రక్షణ
- జనరిక్ పశు ఔషధ కేంద్రాలను ఏర్పాటు చేసి మందులను అందిస్తుంది.

గతంలో..

- పశువైద్య సేవలు అందక రైతులు, జీవాల పెంపకందారులు ఇబ్బందులు పడేవారు.
- పశువు జబ్బు బారిన పడిందంటే ఎటు తీసు కుకెళ్లాలో తెలియని పరిస్థితి.
- వైద్యం కోసం పశు వైద్య కేంద్రానికి తీసుకుని రావాలంటే అవస్థలు తప్పేవికాదు.
- పశువైద్య సహాయకులు లేక ప్రైవేట్‌గా వైద్యం చేసే వారిని ఆశ్రయించాల్సి వచ్చేది.
- ఇక పశువైద్య కేంద్రాల్లో సిబ్బంది లేక, అవస రమైన మందులు, అత్యవసర సేవలు అందక పశు వులు మృత్యువాత పడేవి.

సేవలను సద్వినియోగం చేసుకోండి



మూగ జీవాలకు కూడా వైద్య సేవలు సకాలంలో అందిం చాలని ప్రభుత్వం గ్రామ స్థాయి లోనే ఆర్బీకేల్లో వెటర్నరీ సహాయకులను నియమించింది. ప్రతి ప్రాంతీయ పశు ఆసుపత్రి నుంచి గ్రామీణ పశు ఆసుపత్రి వరకు పశు వైద్య సహాయకులు ఉన్నారు. ప్రతి నియోజకవ ర్గానికి రెండు డాక్టర్ వైఎస్సార్ పశువైద్య సంచార వాహనాలు(అంబులెన్స్) అందుబాటులో ఉన్నాయి. పాడి రైతులు ఆర్థికంగా నష్ట పోకూడదని ప్రభుత్వం రైతు ముంగిటకే వైద్య సేవలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం అందిస్తున్న సేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి.

– పి.వి.రమణ, ఉప పశువైద్యాధికారి, ఆదోని

బర్రెను రక్షించారు



బర్రె కాన్పు కాక అవస్థలు పడుతుండేది. దీంతో 1962కు ఫోన్ చేయగా గ్రామంలోని ఇం టి వద్దకు పరీక్షలు చేసి వైద్యం అందించి ఈనేలా చేశారు. గతం లో ఈ వైద్య సేవలు లేవు. పశువు జబ్బు పడితే పట్ట ణానికి లేదా పక్క గ్రామంలోనున్న గ్రామీణ పశు వైద్య కేంద్రానికి తీసుకెళ్లాల్సి వచ్చేది. అక్కడ కూడా వైద్యులు అందుబాటులో ఉండేవారు కాదు. దీంతో గ్రామంలో ప్రైవేట్‌గా పశువైద్యం చేస్తున్న వారితో వైద్యం చేయించే వాళ్లం. ఇప్పుడు అ పరిస్థితి లేదు. పశువులకు కూడా అంబులెన్స్ పెట్టడం వల్ల ఆపద సమయంలో ఉన్న పశువుల వద్దకే వచ్చి చికిత్స చేస్తు న్నారు.

– రంగారెడ్డి, నారాయణపురం

శ్రీమఠం గోశాలకు పశుగ్రాసం విరాళం


పశుగ్రాసం అందజేస్తున్న రైతులతో వైఎస్సార్ సీపీ నాయకులు

మంత్రాలయం : శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా శిర్వార్ నియోజవర్గం ఎస్.డాక్టర క్యాంప్‌నకు చెందిన రైతులు ఆదివారం పశుగ్రాసం విరాళంగా అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమారెడ్డి సమక్షంలో మఠం ఆధ్వర్యంలో గోశాలకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం రైతులు దాదాపు రూ.2లక్షలు విలువజేసే 14 ట్రాక్టర్లలో తెచ్చిన గ్రాసంను విరా ళంగా అందించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం


చిన్నహోతూరులో భగవద్గీత పుస్తకాన్ని అందజేస్తున్న సమితి సభ్యులు

ఆస్పరి: మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో ఆదివారం ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రం థాలపై ప్రబోధ సేవా సమితి గుత్తి, ఎనుగుమర్రి, జొన్నగిరి, తుగ్గలి కమిటీ అధ్యక్షులు రవికుమార్, మోహన్‌కృష్ణ, దేవేంద్ర, చంద్రశేఖర్‌తో పాటు సభ్యులు ప్రచారం చేశారు. వీరు ఇంటింటికీ తిరు గుతూ గ్రామస్తులకు భగవద్గీత గురించి వివరించారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం : వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వి. తిమ్మాపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై. ప్రదీప్ రెడ్డితో కలిసి పర్యటించారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామలింగా రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శివారు నుంచి బైక్ ర్యాలీ చేప ట్టారు. గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామం లో ఏర్పాటు చేసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్క రించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అందరూ కలిక ట్టుగా పోరాడి పార్టీని మరోసారి గెలిపించుకుం దామని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భూమా రెడ్డి, మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, దశరథ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చిన్నన్న, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

దేవరగట్టులో ప్రత్యేక పూజలు

హొళగుంద: బన్ని ఉత్సవాలకు ప్రసిద్ధి చెందిన దేవరగట్టులో ఆదివారం స్వామి వారాన్ని పుర స్కరించుకుని మాళ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆలయం లోని మూల విరాట్‌లకు సుప్రభాత సేవ, అభిషే కాలు, రుద్రాభిషేకం, బండరార్చన, కుంకుమా ర్చన, మహామంగళారతి, నైవేద్య సంతర్పణతో పాటు ఇతర ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వ హించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

విత్తన డీలర్లకు శిక్షణ


విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వెల్దుర్తి(కృష్ణగిరి): జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ సహకారంతో 'ఆత్మా' ద్వారా కర్నూలు జిల్లాలో ఎంపికచేసిన 40 మంది ఎరు వులు, పురుగు మందుల డీలర్లకు ఆదివారం రామ ళ్లకోట ఆర్బీకేలో, క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ సర్వీసెస్ (డీఏఈఎస్ఐ)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిటైర్ జేడీఏ డి.జయచంద్ర, వెల్దుర్తి ఏఓ అక్బర్‌బాషా ఆర్బీకేల సేవలను వివరించారు. రైతుల అభ్యున్నతికి, పంటల దిగుబడులకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేరు శనగ, ఉల్లి, జొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరి శీలిస్తూ చీడపీడలపై, వాటి నివారణకు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. పురుగు మందుల పిచికారీలో రైతులకు కల్పించాల్సిన అవ గాహన, విత్తన శుద్ధి ఆవశ్యకతపై ప్రయోగాత్మకం గా చూపారు. వీహెచ్ఏ సాంబశివుడు, వివిధ మం డలాల డీలర్లు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు


విజేతకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆదోనిఅర్బన్: ఆదోని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలనగర్‌లో శంకర మఠంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా వీణ, కవిత, వనజ, మహిళా కార్యదర్శి సుచిత్రవాణి, అధ్యక్షులు దేశాయ్ రవీంద్రనాథ్, నకతే శ్యాంప్రసాద్, కార్యదర్శి చక్రవర్తి, దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. విజేతలను ప్రకటించి బహుమతులను అందజేస్తామని చెప్పారు.

అనారోగ్యంతో ఎంపీటీసీ సభ్యుడి మృతి


గవిగట్టు అంజనయ్య (ఫైల్)

పెద్దకడబూరు : మండలం లోని బసలదొడ్డి గ్రామ ఎంపీటీసీ సభ్యుడు గవి గట్టు అంజనయ్య (65) అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెం దాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఆయన వారం నుంచి అనారోగ్యంతో బాధపడు తుండగా నాలుగు రోజుల క్రితం కర్నూలుకు తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పురుషో త్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పరమాన్‌దొడ్డిలో కార్డన్ సెర్చ్


ఇళ్లలో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ కిరణ్

మంత్రాలయం: మండలంలోని పరమాన్ దొడ్డి గ్రామంలో మాధవరం ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బం దితో కలిసి ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నాటుసారా తయారు చేసి అమ్మే వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలి పారు. ఇందులో సుగాలి ఓంకారప్ప నాయక్, సుగాలి వెంకప్ప నాయక్, సుగాలి నాగరాజు నాయక్ అలియాస్ ఆటో రాజు నాయక్‌ల ఇళ్ల నుం చి 15 లీటర్లు ఐడీ అరక్‌లను స్వాధీనం చేసుకున్నా మని, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వివరించారు.

టీబీ డ్యాంలో అడుగంటిన నీరు



హొళగుంద: ఉమ్మడి జలాశయం, కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయంలో ఆదివారం 10.229 టీఎంసీల (పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో జీరో ఉండగా 1589 అడుగుల వరకు నీరు ఉన్నాయి. గతేడాది ఇదే సమయానికి డ్యాంలో 1623.18 అడుగుల వద్ద 70.702 టీఎంసీల నీటితో జలాశయం కళకళలాడుతుండేది

ఫిబ్రవరిలో ఎల్లెల్సీకీ నీరు ?

టీబీ డ్యాంలో నీటి నిల్వ పడిపోవడంతో బోర్డు అధికారులు తాగునీటి అవసరాలకు గాను డిసెం బర్ 25న తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు నీటి సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో కర్ణాటక, ఏపీ ప్రజల తాగునీటి అవసరాలకు తిరిగి ఈ నెలఖారు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో 10 రోజుల పాటు తాగునీటిని వదిలే అవకాశాలున్నట్లు బోర్డు అధికారి ఒకరు తెలిపారు. ఆ తరువాత మళ్లీ బంద్ చేయనున్నారు. ఈ మధ్యలో ఇరు రాష్ట్రాల అధికారులు చెరువులను నింపుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం డ్యాంలో మిగిలి ఉన్న 10 టీఎంసీల నీటిని వేసవి కాలం ముగిసే వరకు వాడుకోవాల్సి ఉం టుంది.

అభివృద్ధి బాటలో తుంబిగనూరు

- ఇటీవల కొత్త పంచాయతీగా ఏర్పాటు
- మూడేళ్లల్లో రూ.25లక్షలతో గ్రామం లో డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



నాడు.. గ్రామంలో రోడ్ల దుస్థితి





నేడు : సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసిన దృశ్యం

కోసిగి: మండలంలోని తుంబిగనూరు గ్రామంలో అభి వృద్ధి బాటలు వేసుకుంది. మూడేళ్ల క్రితం వరకు సాత నూరు పంచాయతీ మజరా గ్రామంగా ఉండింది. దీం తో అభివృద్ధికి దూరంగా నిలిచిపోయింది. ప్రస్తుతం గ్రామంలో 155 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం వరకు గ్రామం అంతటా మట్టి రోడ్లు ఉండేవి. గ్రామం చుట్టూ పొలాలు ఉన్నాయి. దీంతో డ్రైనేజీలు లేక మురుగు, వృథా, వర్షపు నీరు రోడ్లపైన, ఇళ్ల మధ్యలో నిలిచిపోయి దుర్గంధం వెదజల్లేవి. దీం తో దోమలకు ఆవాసాలుగా మారి వ్యాధులు ప్రబలే వి. సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక తాగునీటి కోసం పొలాల్లోని బోర్ల నుంచి తెచ్చుకు నేవారు. గ్రామ సమీపంలో ఎస్‌పీపీ స్కీమ్ నుంచి నీళ్ల సరఫరా సక్రమంగా చేసేవారు లేక నీటి సమస్య వేధిం చేది. సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా కష్టాలు పడ్డారు.

పంచాయతీగా మార్పు..

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక కొత్త పంచాయ తీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగం గా తుంబిగనూరును కొత్త పంచాయతీగా ప్రకటించిం ది. పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి వారం ఈరన్న సర్పంచ్‌గా గ్రామస్తులు గెలిపించుకు న్నారు. సర్పంచ్ అధికారం చేపట్టాక ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కారా నికి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు రూ.20లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వం కింద రూ.5లక్షలు కేటాయించి గ్రామంతటా ఉన్న రోడ్లను సీసీ రోడ్లు వేయించి, డ్రైనేజీలు ఏర్పాటు చేయించారు. అలాగే గ్రామ శివారులో ప్రత్యేక బోరు వేయించి ఇం టింటింకీ నీరందేలా చర్యలు చేపట్టారు. నాడు-నేడు కింద పాఠశాలలో రూ.20 లక్షలతో అదనపు గదులు, కాంపౌండ్ వాల్ పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. ప్రతి వీధిలో పంచాయతీ నిధులతో ఎల్ఈడీ బల్బులు వేయించడంతో వీధుల్లో విద్యుత్ వెలుగులు పరుచుకున్నాయి.

గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు



గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి బల్బులు, కుళాయిలు వేసి సుందరం గా తీర్చిదిద్దారు. గతంలో రోడ్లు, విద్యుత్ సౌకర్యం సరిగ్గాలేక తీవ్ర ఇబ్బం దులు పడ్డాం. చుట్టూ పొలాలు ఉండడంతో విషపు రుగుల సంచారంతో రాత్రిళ్లు బయటకు రావడానికి భయపడేవారు. గ్రామం మారుమూల నదితీరంలో ఉండటంతో గతంలో అధికారులు వచ్చేవారు కాదు. పంచాయతీగా మారిన తరువాత అన్ని వస తులు సమకూరాయి. అధికారులు వచ్చి పోతు న్నారు.

– తిమ్మప్ప, గ్రామస్తుడు

పంచాయతీ కావడం సంతోషకరం



మా గ్రామంలో మండలం లోని చిట్టచివరి ప్రాంతం. పొలాల మధ్య, ముళ్ల పొదలు, అధ్వానంగా రోడ్లు, వీధిలైట్లు లేక అంధ కారంలో ఉండిపోయాం. సీఎం వైఎస్ జగనన్న చలువతో మా గ్రామం పం చాయతీగా మారడం, గ్రామస్తులు తనను సర్పం చ్‌గా గెలిపించడం, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకరించడంతో సమస్యలను వేగంగా పరిష్కరిం చుకున్నాం. ఇంకా పలు అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు రూపొందించాం. త్వరలో పనులు చేయించడాని చర్యలు చేపడతాం.

– వారం ఈరన్న, గ్రామ సర్పంచ్

విద్యార్థులకు ఆధ్యాత్మిక పోటీలు


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని శ్రీ మహాయోగి లక్ష్మ మ్మవ్వ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ రాచోటి రామయ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆధ్యాత్మిక కేంద్రం లో రామాయణం, మహాభారతంలో నాకు నచ్చిన పాత్ర అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ఇం దుకు పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశా లల్లోని 6, 7, 8 తరగతి పిల్లలకు రామాయణం, 9, 10 తరగతి విద్యార్థులకు భారతంలోని పాత్రలను వివరించారు. 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొ నగా ఆర్గనైజర్‌లుగా ఈరన్న, శ్రీనివాసులు, హానరరీ సెక్రటరీలుగా బ్యాంకు సీఈఓ మురళీ కుమార్, నాగమణి, న్యాయ నిర్ణేతలుగా నాగేంద్ర కుమార్, మల్లికార్జున, బసవకళ్యాణి వ్యవహరిం చారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అంద జేశారు.

పోటాపోటీగా కబడ్డీ పోటీలు


కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ఆదోని సెంట్రల్: సంక్రాంతి పండుగను పరస్కరిం చుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆదివారం జరిగిన కబడ్డీ పోటీల్లో ఆర్‌టీసీ, మహాత్మా నగర్ కాలనీలకు చెం దిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆర్‌టీసీ కాలనీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీని వాసులు వారికి బహుమతులు అందజేశారు. నాయకులు దినేష్, శశిధర్, రాజు, భరత్, పవన్, నాగరాజు, శివ, గౌతం పాల్గొన్నారు.